# చిత్తూరు జిల్లా-వందేళ్ళ కథా సారథులు



## (మొదటి భాగం)














**టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి**



# చిత్తూరు జిల్లా - వందేళ్ళ కథా సారథులు

## (మొదటి భాగం)

టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి

కళా ప్రచురణలు

మదనపల్లె - 517 325, చిత్తూరు (ఎ.పి.)

*పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయంతో ముద్రితం*

**చిత్తూరు జిల్లా - వందేళ్ళ కథా సారథులు**

(మొదటి భాగం)

**టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి**

ప్రథమ ముద్రణ : **నవంబరు 2013**

ప్రతులు : **1000**

హక్కులు : **© రచయితవి**

ముఖచిత్రరూపకల్పన : **అన్వర్**

**కళాప్రచురణలు-4**

**మదనపల్లె - 517 325**

వెల : ₹ 100

ప్రతులకు : **అన్ని పుస్తక కేంద్రములు**

లేదా : **టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి**

3-169-16, రామారావు కాలనీ

బాపూజీ మునిసిపల్ స్కూల్ రోడ్

చిత్తూరు జిల్లా (ఆం.ప్ర.)

ఫోన్ : 08571-221963

సెల్ : 93472 98942

email : todimella krishnamurthy@gmail.com

**పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయంతో ముద్రితం**

ముద్రణ : **విజయవాణి ప్రింటర్స్**

**గోసులకురపల్లి రోడ్**

**చౌడేపల్లె - 517 257**

చిత్తూరు జిల్లా (ఆం.ప్ర.)

## అంకితం



ఆధునిక సాహితీ బ్రహ్మర్షి

స్వర్గీయ **R.S. సుదర్శనం** వారికి....

- రచయిత


## కృతజ్ఞతలు

**ఈ** గ్రంథ రచనకు మొట్టమొదటి కారకులు మాన్యశ్రీ వేదగిరి రాంబాబు గారు. వారికీ, రెండవ ముఖ్య కారకులు ద్వారకా (సి. హెచ్. వెంకటరత్నం) గారు... వారికీ, ఈ గ్రంథంలోని పరిచయాలను వరుసగా ప్రచురించిన 'ఆలోచించండి' మాసపత్రిక సంపాదక వర్గానికీ, వారి సిబ్బందికీ మరియు విషయసేకరణకు సహకరించిన ఇందులోని ఆయా రచయితలకూ, స్వర్గీయులైన రచయితల తరపున సహకారాలనందించిన వారి వారికీ, పరిశోధన విద్యార్థులయిన శ్రీ తవ్వావెంకటయ్య, శ్రీ పొదిలి నాగరాజులను నాకు పరిచయం చేసి నూతన విషయాలను గ్రహించడానికి సహకరించిన సాహితీ మిత్రులు శ్రీ తవ్వా ఓబుల్‌రెడ్డి గారికీ, ముఖచిత్ర రూపకల్పన గావించిన అన్వర్‌గారికీ, ఈ గ్రంథానికి ₹ 6,000/- ఆర్థిక సహకారాన్ని మంజూరు చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు వారికీ, ఈ గ్రంథాన్ని ఇంత చక్కగా ముద్రించి, సకాలంలో అందించిన విజయవాణి ప్రింటర్స్, చౌడేపల్లె వారికీ మరియూ వారి సిబ్బందికీ.... అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేయుచున్నాను.

- టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి

# ఇందులో.....


| | | పేజి నెం. |
|---|---|---|
| ♦ | అంకితం మరియు కృతజ్ఞతలు | 3 |
| ♦ | కథను గూర్చి కొద్దిగా | 4 |
| ♦ | మనిషి ఆశాజీవి కదా!?.... | 5 |
| ♦ | చిత్తూరు జిల్లా – వందేళ్ళ కథాసారథులు<br>*– టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి* | 15 |
| 1. | నడిచే గ్రంథాలయం – కదిలే సాహితీ సౌరభం<br>*డా॥ జోలె పాళెం మంగమ్మ* | 16 |
| 2. | స్వాతంత్ర్య సమరులుగానే తెలిసిన అలనాటి కథకులు, కవి, నవలాకారులు, అభ్యుదయవాది<br>*మాన్యశ్రీ యం.వి. పాపన్న గుప్త* | 19 |
| 3. | సాహిత్యం ఊపిరి – విమర్శ ప్రాణంగా జీవించిన సాహితీ బ్రహ్మర్షి *ఆర్.ఎస్. సుదర్శనం* | 22 |
| 4. | కథకులకూ, నవలాకారులకూ కరదీపికలందించిన ఆధునిక విమర్శకులు వల్లంపాటి వెంకట సుబ్బయ్య | 24 |
| 5. | వేంపల్లి అబ్దుల్ ఖాదర్ కథలన్నీ గుండెల్ని కదిలిస్తాయి! కంటతడి తెప్పిస్తాయి!! | 26 |
| 6. | అంతర్లీన విషాదాలతో ఆలోచింపజేసే<br>*ఆర్. వసుంధరాదేవి కథలు* | 28 |
| 7. | ప్రచారమెరుగని కథాసారథి... *సనగరం పార్థసారథి!* | 30 |
| 8. | అంతరంగిక దృష్టికోణం అనంతంగా కలిగిన<br>*కథారచయిత్రి ఎ. పుష్పాంజలి* | 32 |
| 9. | నాటక కడలిలో ఓలలాడి, కవితలఒడిలో ఒదిగి అద్భుత కథలలో తేలిన సాహితీసవ్యసాచి<br>*శ్రీ యస్. మునిసుందరం* | 34 |
| 10. | వినాయకుడి కథలతో కథాజగత్‌లో అడుగిడిన<br>*అల్లీ రామకృష్ణ కవి* | 37 |
| 11. | సమాజ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ సాహితీ సృజన గావిస్తున్న కథకుడు *మాన్యశ్రీ నాయుని కృష్ణమూర్తి* | 39 |
| 12. | ప్రేమించే మంచి మనసున్న మధుర కథకుడు<br>*మధురాంతకం రాజారాం* | 42 |
| 13. | నేనెందుకు వ్రాశాను? ఎలా?? *– టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి* | 45 |
| 14. | తక్కువ కథలతో కథకులుగా ప్రసిద్ధులయిన కవి పండితులు, నవలాకారులు *కరణం బాలసుబ్రహ్మణ్యంపిళ్ళై* | 48 |
| 15. | అలుపెరుగని కలం యోధుడు *మాన్యశ్రీ కాణిపాకం లింగన్న* | 50 |

16. నిశ్శబ్ద తరంగంలా ముందుకు సాగుతున్న
సాహితీగళం... *శైలజామిత్ర కలం* 52
17. అడుగడుగునా అగ్ని పరీక్షలెదుర్కొనే అబలల
సమస్యలపట్ల స్పందించిన కలం...
*శ్రీమతి పి. శైలజ సాహితీగళం* 54
18. బాహ్య అంతరంగిక శత్రువుల బాధితుడు, కరువు
కాటకాల పీడితుడు, సామాజిక రుగ్మతల శాపగ్రస్తుడు..
"భారతరైతు" గుండె లోతుల్ని ఆవిష్కరించిన అద్భుత
రచయిత *డా॥ లంకిపల్లె కన్నయ్యనాయుడు* 56
19. అల్లూరి అమ్మణ్ణమ్మ, కురబలకోట కవయిత్రి, కళల
కణాచి.. అయినా.. ప్రచారం కోరని రచయిత్రి
*శ్రీమతి లక్ష్మీరాఘవ* 59
20. అలనాడు హలాన్ని, కలాన్ని కదిలించి ధాన్యం
పాతరలు, సాహితీసిరులు నింపించిన సవ్యసాచి
*మాన్యశ్రీ సి. వేణు* 61
21. చిరుకొలనులా గోచరించే సదానందగారి సాహిత్యం
ఒక అగాథ సాహితీ సాగర సామ్రాజ్యం 63
22. మానవీయ విలువలకు పట్టంకడ్తూ, సమాజానికి
సందేశాలనందిస్తూ సరళమైన భాషతో,
సాఫీగా సాగే రాచపూటి రమేష్ కథలు 67
23. మనుష్యులు ఎందుకింత నిశ్శబ్దంగా నిష్క్రమిస్తారు?
*గాడేపల్లి శివరామయ్య* 70
24. అరవయ్యోఏట కలం పట్టి సాహితీగళంతోఅలరిస్తున్న
కవి, కథకులు *మాన్యశ్రీ కలవకుంట్ల గురునాథ పిళ్ళై* 73
25. అలనాడే వైవిధ్యభరితమైన కథలనందించిన
కథకురాలు *శ్రీమతి కానాల నాగలక్ష్మమ్మ (అమృత)* 76
26. భావజాల ప్రకటనలకు రచనకు మించిన మాధ్యమం
లేదని గుర్తించిన రచయిత్రి, ప్రకృతి ప్రేమికురాలు
*శ్రీమతి సి. ఉమాదేవి* 78
27. స్వార్థం పురులు విప్పుకుని నృత్యం చేస్తున్న
సమాజానికి సమర్పించదగిన రచనలను అందించిన
కవి, కర్షకులు మరియు సమాజసేవకులు
*శ్రీ కె. రామకృష్ణ* 81
28. చక్కటి చదివించే గుణంతో, మానవత్వపు విలువలు
గుభాళిస్తూ... గుండెల్ని కదిలించి ఆలోచింపజేసే కథల
నందించిన కథకుడు *శ్రీ సి.యన్. చంద్రశేఖర్* 84
29. సమకాలీన సామాజిక సమస్యలపట్ల ప్రతిస్పందిస్తున్న
రచయిత్రి *శ్రీమతి యం.ఆర్. అరుణకుమారి* 87
30. చిత్రమైన కథకుడు... *చిలమకూరి లాజరెస్* 91

## కథను గూర్చి కొద్దిగా ...

నవలకయితే సుదీర్ఘమైన చరిత్రేవుంది ప్రపంచంలో. జపాన్ రచయిత్రి అయిన 'మురాసాకిషకుచు' పదకొండవ శతాబ్దంలోనే 'గెంజిమోనో గోతారి' అన్న నవలను వెలువరించారు. పాశ్చాత్య విమర్శకుల భావనలో అదే ప్రపంచపు తొట్టతొలి నవల. ఈ నవల 'గెంజిగాథ'గా తెలుగులోకి అనువదింపబడినది. భారతదేశంలో తొలినవలను 1865లో బంకించంద్రచటర్జీ వెలువరించగా, తెలుగులో తొట్టతొలినవల 'సుదక్షిణా చరిత్రము'ను జయంతి సూరమ్మగారు 1906లో వెలువరించినట్లు తెలుస్తున్నది.

'కథ' వేదకాలం నుండీ ప్రాచుర్యంలో వున్నదయినా ఆధునిక కథ ఆవిర్భావం మాత్రం భారతదేశంలో కాస్త ఆలస్యంగానే జరిగింది. అంతకు ఏభయి సంవత్సరాలకు ముందే అమెరికా, రష్యాలలో కథ ప్రాచుర్యంలో వున్నట్లు తెలుస్తున్నది. 1805లో పశ్చిమ బెంగాల్‌లో 'చండీచరణ్' అన్న రచయిత వెలువరించిన 'తాతా ఇతిహాస్' అన్న కథ భారతదేశపు మొట్టమొదటి కథగా భావింపబడ్తున్నది.

ఆంధ్రదేశంలో 1855లో సి.పి. బ్రౌన్‌గారు ప్రచురించిన తాతాచారి కథల ద్వారా తాతాచారి (నేలటూరు వెంకటాచలం పంతులు) గారు, 'హిందూ సుందరి' అన్న మాసపత్రిక నవంబరు 1902 సంచికలో ప్రచురితమైన 'ధన త్రయోదశి' కథ ద్వారా బండారు అచ్చమాంబగారు, 1910నాటి 'దిద్దుబాటు' కథానిక ద్వారా గురజాడ అప్పారావుగారు తొలి తెలుగు ఆధునిక కథకులుగా భావింపబడ్తున్నారు.

ఇప్పటికి లభ్యమవుతున్న ఆధారాలనుబట్టి చిత్తూరు జిల్లా ఆధునిక తొలికథకులు ఎం.వి. పాపన్నగుప్తగారు. 1927 ప్రాంతంలోనే వీరి కథలు ప్రచురితమయ్యాయి! ఇహ అక్కడ్నుండీ ఎందరో చిత్తూరు జిల్లా కథకులు తమతమ సాహితీ సృజనలతో తెలుగు సాహిత్య కథావనాన్ని సుసంపన్నం చేస్తూ వచ్చారు. వారిలో కొందరిని గూర్చయినా తెలుసుకోవడానికి నేను చేసిన చిరు ప్రయత్నంలో ఒక చిన్న భాగం... ఈ గ్రంథం....

మదనపల్లె, - టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి

18-10-2013

## మనిషి ఆశాజీవి కథ....?...

- టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి

నేనీ గ్రంథరచన మొదలు పెట్టడానికి ముఖ్యకారకులు మాన్యశ్రీ వేదగిరి రాంబాబు గారు. కొద్ది సంవత్సరాల క్రితం వారి పరిచయభాగ్యం లభ్యలైంది. ఆ తరువాత వారొక పర్యాయం నాకు ఫోనుచేసి చిత్తూరు జిల్లాలోని కథానికా రచయితలను గూర్చి ఒక వ్యాసం వ్రాసి పంపమని కోరారు. నాకు తెలిసిందే కొంత! గతాన్ని గూర్చిన అవగాహన అంతంత!!

అయినా వారిమాట కాదనలేక పరిశీలించి, కొందరు పెద్దలను కలిసీ కొంత సమాచారం సేకరించి వ్రాయడం మొదలు పెట్టాను. అయితే త్వరగానే ముగించాల్సి వచ్చింది. ముగించిన పిదప ఆ ఆర్టికల్ అసమగ్రంగానే ఉందని నాకే అనిపించినా వేదగిరి రాంబాబు గారికి పంపివేశాను.

వేదగిరి రాంబాబు గారు ప్రచురించిన 'వందేళ్ళ తెలుగు కథానిక' అన్న గ్రంథంలో నేను పంపిన రచన 'చిత్తూరు జిల్లాలో వందేళ్ళ కథాసారథులు" కూడా చోటు చేసుకుంది. ఆ గ్రంథంలో అనేక జిల్లాల నుండీ రచయితలు వారి, వారి జిల్లాలలోని వందేళ్ళ కథానికా రచయితలను గూర్చి చాల సమగ్రంగా, నిర్దిష్టంగా వ్రాయగలిగారు. నేను కూడా మరింత కృషి చేసి వుంటే చాల బావుండేది అని అన్పించింది నాకు.

పైగా నేను చేసిన మరో పొరపాటేమిటంటే నా రచనను చిత్తుప్రతి నుండీ శుద్ధ ప్రతిలోకి మార్చి పంపేటప్పుడు అతురతతో ఒక పేరా తప్పించి వ్రాసి పంపేశాను. ఆ గ్రంథంలో నా వ్యాసం చదువుకున్నాకగానీ నాకా విషయం అవగతం కాలేదు. తప్పు గ్రహించాక చాల బాధ పడ్డాను. నాకు చాల సన్నిహితులైన రచయితల పేర్లున్న పేరానే ఎగిరిపోయింది మరి. ఆ పొరపాటు విషయంలో ఆ రచయితలకన్నా నాకు తెలిసిన పబ్లిషర్ ఒకాయన తెగ మధనపడిపోయి నన్ను విరివిగా విమర్శించడం జరిగింది కూడా.

తరువాత ఒకటిరెండేళ్ళలోపే... ఆలోచించండి పత్రిక ఎడిటర్ ద్వారకా (సి. హెచ్. వెంకటరత్నం) గారు నన్ను ఏదయినా వ్యాసం వ్రాసివ్వమని కోరారు.

నేను అదే వ్యాసాన్ని తప్పిపోయిన పేరాను చేర్చి, మరికొంత విషయం కూడా కలిపి 'ఆలోచించండి' పత్రికకు పంపాను.

ఆలోచించండి మాసపత్రిక జూలై 2010 సంచికలో ఆ రచన 'చిత్తూరు జిల్లా – వందేళ్ళ కథా సారథులు' అన్న శీర్షికన ప్రచురితమైంది.

"మీ ఆర్టికల్ మీద పాఠకుల స్పందన బావుంది. మీ వ్యాసంలో మీరు వ్రాసిన రచయితలలోంచి, నెలకొకరిని గూర్చి విపులంగా వ్రాసి పంపండి!" అని కోరారు ద్వారకా గారు.

మొదట భయపడ్డాను.

ఎందుకంటే... అప్పటికి దాదాపు నలభైయేళ్ళుగా నేను ఎక్కువగా కథలు, తక్కువగా నవలలు వ్రాసినవాణ్ణే కానీ వ్యాస పరంపరలు వెలువరించిన వాణ్ణికాను. పైగా ఇలాంటి కార్యక్రమాలను ఇదివరకే కల్లూరు అహోబలరావు గారు, మధురాంతకం రాజారాం గారు, డా॥ కొత్వాలు అమరేంద్ర గారు మొదలైన లబ్ధి ప్రతిష్ఠులు చాలగొప్పగా నిర్వహించి ఉన్నారు.

నేనయితే ఇలాంటి ప్రయత్నాలు చేసినవాణ్ణీ కాను. అయితే అంత పెద్దవారడిగారని ప్రయత్నం మొదలు పెట్టాను.

మొదట్లో నాకు బాగా పరిచయస్తులైన రచయితలను గూర్చి వివరాలు సేకరించుకుంటూ, వారి రచనలను చదువుతూ నెలకొక్కరిని గూర్చి నా స్థాయిలోంచీ వ్రాయసాగాను. ఆ పరిచయాలు ప్రతినెలా 'ఆలోచించండి' మాసపత్రికలో చోటు చేసుకుంటూ వచ్చాయి.

దిగితే కానీ లోతు తెలియదన్నట్లు... దాదాపు ఏడాది గడుస్తుండగా నాకు ఈ విషయంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఒకటికి పట్టు రెండుసార్లు వెళ్ళినా కొందరు రచయితలు సహకరించరు. కొందరు సహకరించినా తమ ఫోటోలు ఇవ్వరు. కొందరి రచయితల రచనలయితే వారివద్దగానీ, లైబ్రరీలలో కానీ లభ్యంకాని పరిస్థితి కూడా ఎదురయింది. ఇంకా అనేక రకాలయిన నిరాదరణలను, చేదు అనుభవాలను కూడా కొందరు రచయితల నుండీ పొందాల్సివచ్చింది.

"చిత్తూరు జిల్లా రచయితలను గూర్చి తెలిసిన వారెవరైనా ఆ రచయితల చిరునామాలను కానీ ఫోను నెంబర్లను కానీ టి.యస్.ఎ. కృష్ణమూర్తికి పోస్ట్‌కార్డు ద్వారా లేదా ఫోను ద్వారా తెలుపగలరు" అంటూ నా చిరునామాతో ప్రతినెలా ఆలోచించండిలో ప్రకటన ఇవ్వసాగారు ద్వారకా గారు. కానీ ఎక్కడా... ఎలాంటి స్పందనా... కన్పించలేదు!

శ్రీమతి లక్ష్మీరాఘవ గారి ద్వారా శ్రీమతి కానాల నాగలక్ష్మమ్మ, శ్రీమతి సి. ఉమాదేవి మొదలైన దూరప్రాంతాలలో స్థిరపడ్డ చిత్తూరు జిల్లా రచయిత్రుల చిరునామాలు లభ్యం అయ్యాయి. వారి వారి వివరాలు, ఫోటోలు, రచనలు సేకరించుకుని కొన్ని నెలలపాటు వరుసగా రచనలని ఆలోచించండికి పంపగలిగాను.

ప్రారంభించిన మొదట్లో నా ఆలోచనలు ఎలా వుండేవంటే "మొదట సీనియర్ కథకులనందర్నీ గూర్చి వ్రాసెయ్యాలి.. తరువాతే ప్రస్తుత కథకులను గూర్చి వ్రాయాలి.." ... ఇలా ఉండేవి. అయితే అందుకు తగిన సానుకూలత నాకు లభ్యం కాకపోయింది.

ఉదాహరణకు... సభాగారిని గురించి, రాజారాంగార్ని గూర్చి వ్రాయడానికన్నా ముందే వ్రాయాలని ప్రయత్నించాను. వారి రచనలు కొద్దిగా సంపాదించగలిగాను. కానీ ఇతర విషయాలు, ముఖ్యరచనలు సేకరించడంలో చాల వెనుకబడ్డాను. వారి బంధువు ఒకతను రెండుమూడు సభలలో పరిచయం అయి సభాగారి విషయాలన్నీ వివరంగా తెలియజేసే ఏర్పాటు చేస్తాననీ, సభాగారి పిల్లల చిరునామాలు అందివ్వగలననీ తెలిపారు. కానీ కార్యాచరణ జరుగలేదు.

తిరుపతిలో ఒక సభలో, నందలూరులో మరో సభలో సభాగారి కుమారుడు రమణ గారు తటస్థ పడ్డారు. నా నవలలు రెండు వారికిచ్చి నన్ను నేను పరిచయం చేసుకుని నేను చేస్తున్న పరిచయాలను గూర్చి క్లుప్తంగా వివరించి సభాగారి విషయంగా సహకరించవలసినదిగా అభ్యర్థించాను. అయితే వారినుండీ తగిన స్పందన లభ్యం కాలేదు.

తరువాత అప్పటి వరకూ ప్రచురితమైన ఆలోచించండి పరిచయాలలో కొన్నింటిని వారికి రిజిస్టరు పోస్టులో పంపుతూ ఆ స్థాయిలో వ్రాయగలుగు

తున్నాను. మీ తండ్రిగారి ముఖ్య వివరాలు, ఫోటో, వీలయితే వారి రచనలు కొన్ని పంపండి అంటూ లేఖ వ్రాశాను.

వారి నుండీ జవాబు కోసం కొన్ని నెలలు ఎదురు చూశాను... కానీ... అశనిపాతంలా ఓ రోజు మధ్యాహ్నం నూకా రాంప్రసాద్ రెడ్డి గారి నుండీ ఫోను వచ్చింది. రమణగారు గుండెపోటుతో నిశ్శబ్దంగా నిష్క్రమించారని! మనుషులెందుకింత హఠాత్తుగా మాయమవుతుంటారో తెలియదు!!

ఇలా ఆశ, నిరాశల మధ్య ఓలలాడుతూ ఇప్పటికి ముప్పయి మంది చిత్తూరు జిల్లా కథకుల పరిచయాలను వెలువరించగలిగాను.. 'ఆలోచించండి' ద్వారా.. ఈ ముప్పయి మంది కథకుల పరిచయాలతో 'చిత్తూరు జిల్లా – వందేళ్ళ కథా సారథులు' మొదటి భాగాన్ని గ్రంథరూపంలో తీసుకురావడానికి సాహసిస్తున్నాను.

మరణించిన కథా రచయితలు, జీవించివున్న కథకులూ మా జిల్లాలో ఇంకా వందమందికి పైగానే ఉండవచ్చు. వరుసగా వారి వివరాలు, రచనలు, ఫోటోలు సేకరించుకుంటూ ఒక్కొక్కరినే పరిచయం చెయ్యాలి.

ప్రస్తుతం నా వయసు అరవై నాలుగు సంవత్సరాలు. ఆరోగ్యం సహకరించి, ఆయుష్షు కొనసాగినన్నాళ్ళూ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ తరువాతి భాగాలను కొన్నయినా తీసుకురావాలన్నదీ, కనీసం రెండవ భాగంలోనైనా సభాగారి మరియు వారి సమకాలికుల పరిచయాలన్నీ చోటు చేసుకోవడానికి కృషి చెయ్యాలన్నది నా ఆకాంక్ష. ఎందుకంటే మనిషి ఆశాజీవి కదా!

# చిత్తూరు జిల్లా - వందేళ్ళ కథా సారథులు

- టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి

**చి**త్తూరు జిల్లాలో ఆధునిక కథానికకు ఆద్యుడు పి. రాజగోపాలు నాయుడు గారని చెప్పవచ్చు. కథకులుగానే కాక ఆధునిక సాహిత్య ఒరవడికి తెరతీసిన వ్యక్తిగా కూడా వారిని భావించవచ్చు. నాటకాలు, వ్యాసాలు, కథలు, నవలలు ఎక్కువగా వ్రాయడమేకాక విమర్శనా గ్రంథాలు వెలువరించిన వ్యక్తిగా కూడా వారికి మంచి గుర్తింపు వుంది.

చిత్తూరు జిల్లా నడిబొడ్డున ఒక రాజకీయ పాఠశాలను నడపడం, 'చిత్తూరు జిల్లా కళాపరిషత్'ను ఏర్పాటు చెయ్యడం ద్వారా జిల్లా యువకులలో చైతన్యవంతమైన కదలికను తీసుకువచ్చి ఎందరినో కథకులుగా తీర్చిదిద్దగలిగిన వ్యక్తి పి. రాజగోపాలు నాయుడు గారు.

చిత్తూరు జిల్లాలో ఆ రోజులకు ఆధునిక పత్రిక 'నాగేలు'. రైతుల సమస్యల్ని దృశ్యమానం చెయ్యడం కోసం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి గారు ఆ పత్రికను నెలకొల్పారు. పి. రాజగోపాలు నాయుడుగారు ఈ పత్రికకు సంచాలకత్వం వహించారు. రైతు సమస్యలమీద వారిరువురూ వెలువరించిన రైతు కథలు ఆ పత్రికలో ముద్రింపబడ్తూ వచ్చాయి.

అయినా ఆధునిక కథకునిగా, రాయలసీమకు చెందిన తొలి కథకునిగా గుర్తింపు పొందిన చిత్తూరు జిల్లా రచయిత కె. సభా. ఆయన వ్రాసిన మొట్టమొదటి కథ 'కడగండ్లు' 1944 ఏప్రిల్ నెలలో చిత్రగుప్త అనే పక్షపత్రికలో ప్రచురితమైంది. దీనినిబట్టి చిత్తూరు జిల్లాలో ఆధునిక కథ గురజాడ వారి 'దిద్దుబాటు' కథ నుండీ 34 సంవత్సరాల ఆలస్యంగా ఉద్భవించిందని చెప్పవచ్చు. అందుకు కారణాలను చాలమంది విమర్శకులు చాలరకాలుగా విశ్లేషించారు. వెనుకబడ్డ ప్రాంతమైన కళింగాంధ్ర ఆ విషయంలో రాయలసీమ కన్నా చాల ముందున్నదని చెప్పక తప్పదు. అయితే ఇటీవలి కాలంలో కొందరు పరిశోధకుల ద్వారా చర్చకు వస్తున్న విషయములను పరిశీలిస్తే చిత్తూరుజిల్లా మదనపల్లెకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ ఎం.వి. పాపన్నగుప్తగారు మంచి రచయిత అనే 1925-1938 సంవత్సరముల మధ్యకాలంలో అనేక కథలు, 'భానుమతి' అను నవల, కొన్ని పద్యములు, వ్యాసములు, ప్రభోదములు రచించిన వారని

తెలుస్తున్నది. కడపజిల్లా ప్రొద్దుటూరు నుండి వెలువడుతుండిన ఆనాటి పత్రిక 'భారత కథానిధి'లో ప్రచురితమైన వీరి కథలు కొన్ని, గ్రంథరూపంలోవున్న భానుమతి నవల ఇటీవల లభ్యమైనవి.

అయితే అతి తక్కువ వ్యవధిలో అనేక కథలు వ్రాసిన ఖ్యాతి కె. సభా గారికి దక్కుతుంది. వారి కథలలో "పాతాళగంగ" ప్రసిద్ధమైనది.

చిత్తూరు జిల్లా గర్వించదగ్గ కథారచయితలలో ముఖ్యులు మధురాంతకం రాజారాం గారు. కె. సభాగారి పరిచయంతో ప్రేరణ పొందిన మధురాంతకం రాజారాం గారు మానవ స్వభావాలకు దర్పణం పట్టే, హృదయస్పర్శతో కూడిన కథలు వందలాదిగా వ్రాసి ఆంధ్ర పాఠక లోకాన్ని మెప్పించగలిగారు.

అనేక సాహిత్య సంస్థలు, కొన్ని విశ్వవిద్యాలయాలు మాత్రమేకాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారి ప్రతిభను గుర్తించి గౌరవించాయి. సంక్రాంతి శంఖం, రాతిలో తేమ లాంటి గొప్ప విలువైన కథలను అలవోకగా వందలాదిగా వెలువరించి చిత్తూరు జిల్లా ఖ్యాతిని రాష్ట్ర వ్యాపితం చేశారాయన. 1950-60 దశకంలో పత్రికారంగం వారి కథలతో ధగధగలాడిందని చెప్పవచ్చు.

1960 తరువాత వెలుగు చూసిన చిత్తూరు జిల్లా కథా రచయితలలో ముఖ్యులు. సి. వేణు, కలువకొలను సదానంద, ముంగర శంకరరాజు, పులికంటి కృష్ణారెడ్డి, ఆర్.ఎస్. సుదర్శనం, నూతలపాటి గంగాధరం, వల్లంపాటి వెంకటసుబ్బయ్య, డా॥ జోళిపాలెం మంగమ్మ, ఆర్. వసుంధరాదేవి, ద్వారకా (సి.హెచ్. వెంకటరత్నం), ఇరువారం లోకనాధం, నైనారి చిన్నప్ప, ఎ.బి. ఎతిరాజులు మొదలైనవారు. వీరి కథలతో సాహితీ స్రవంతి క్రొత్త పుంతలు తొక్కడం మొదలు పెట్టిందని చెప్పవచ్చు. వీరిలో కొందరు దీపధారులని చెప్పవచ్చు.

వీరి సమకాలికులుగానూ, అనుసరించి కలాల్ని కదిలించిన వారిగానూ శ్రీమతి గల్లా అరుణకుమారి, కాణిపాకం లింగన్న, సనగరం పార్థసారథి, శ్రీరాములురెడ్డి, వి. వీణావాణి, డా॥ జె. భాగ్యలక్ష్మి, దొరస్వామి, లంకెపల్లి కన్నయ్య నాయుడు, టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి, ఓలేటి కృష్ణ, వేంపల్లి అబ్దుల్‌ఖాదర్, శైలకుమార్, జావీద్‌హుస్సేన్, మునిసురేష్ పిళ్ళె, వడ్డెర చండీదాస్, కేశవరెడ్డి, తుమ్మల రామకృష్ణ, నాయుని కృష్ణమూర్తి మొదలైన వారిని పేర్కొనవచ్చు.

తరువాతి తరంలో పేరొందిన రచయితలుగా మధురాంతకం నరేంద్ర, మహేంద్ర, సౌదా, డా॥ రాసాని, గోపిని కరుణాకర్, నామిని సుబ్రహ్మణ్యం నాయుడు, కాశీభట్ల వేణుగోపాల్, మునిసురేష పిళ్ళె, పసుపులేటి గీత, మేర్లపాక

మురళి, కె.ఎస్. రమణ, రమణ జీవి, వేంపల్లి సికిందర్, శ్రీమతి వి. నాగమణి, అరుణా సహదేవ్, పులోమజాదేవి, పసుపులేటి మాణిక్యవీణ, కె.ఎస్.వి., జి.ఆర్. మహర్షి, ఆర్.ఎం. ఉమామహేశ్వరరావు, పలమనేరు బాలాజీ, శ్రీరావు, లెనిన్ ధనిశెట్టి, కె. చంద్రమౌళి, సుంకోజి దేవేంద్రాచారి, జయచంద్రారెడ్డి, జిళ్ళెళ్ళ బాలాజీ, కలువకుంట్ల గురునాథ పిళ్ళై, పేరూరు బాలసుబ్రహ్మణ్యం, పుష్పాంజలి, దుర్గమ్మ, శ్రీమతి లక్ష్మీరాఘవ, పి. శైలజ, పి.వి. ప్రసాద్, శైలజామిత్ర మొదలైన వారిని గుర్తించవచ్చు.

ఇటీవలి కాలంలో అతి తక్కువ వ్యవధిలో ఎక్కువ కథలు వ్రాయడమేకాక దాదాపు పది సంపుటాలను స్వల్ప వ్యవధిలో తీసుకురాగలిగిన కథా రచయిత సి.ఎన్. చంద్రశేఖర్. ఆ తరువాత స్థానంలో రాచపూటి రమేష్ కన్పిస్తున్నారు. అల్దీ రామకృష్ణ కవి వినాయకుడి కథలు వ్రాసి పుస్తకరూపంలో తేవడం ద్వారా చిత్తూరు జిల్లా కథకుల జాబితాలో తనకో స్థానం కల్పించుకోగలిగారు.

అప్పుడప్పుడు మాత్రమే కథలు వ్రాసే కథకులూ కొందరున్నారు జిల్లాలో. అలాంటి వారినీ, వారి కథలనూ కూడా వ్రేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. "పెండ్లి ప్రయాణం" లాంటి గొప్ప కథలు వ్రాసిన టి. తిప్పారెడ్డి, 'జింకపిల్ల' లాంటి విలువైన కథలు వ్రాసిన కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై (కవిగా, వ్యాసకర్తగా వీరు ప్రసిద్ధులు), ఆముదాల మురళి, కె. వేణుగోపాల్ (సింధూ) బడబాగ్ని శంకరరాజు, పురాణం త్యాగమూర్తి శర్మ, ఓ.వి.యన్. గుప్త మొదలైనవారు ఈ కోవకు చెందుతారు.

ఇతర జిల్లాల నుండీ చిత్తూరు జిల్లాకు వచ్చి "వంజె" లాంటి అద్భుతమైన కథలను, 'ది డెత్ ఆఫ్ లాస్ట్ ఇండియన్' లాంటి కథా సంపుటాలను అందించిన జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, డి. రామచంద్రరాజు లాంటి కథకులూ కొందరున్నారు జిల్లాలో.

పైన తెలిపిన కథకులలో కొందరు కథా రచనలోనే కాక మిగిలిన సాహితీ ప్రక్రియలన్నింటిలో ఎంతో ప్రతిభ కన్పరచి రాష్ట్ర, దేశ, ప్రపంచ వ్యాప్తంగా జిల్లా పేరును కీర్తి శిఖరాల పైన నిలిపారు. వారిని గూర్చి తదుపరి విడివిడిగా తెలియజేసే ప్రయత్నం జరుగుతున్నది.

పొరపాటునో, అవగాహనా లోపం వల్లనో కొందరు చిత్తూరు జిల్లా కథకుల పేర్లు ఇందులో చోటు చేసుకొనకపోయి వుండవచ్చును. అందుకు ఈ వ్యాస రచయిత క్షంతవ్యుడు. వారిని గూర్చి తెలియపరచవలసిదిగా కోరుచున్నాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Chittoor+Zilla+Vandella+Katha+Saradhulu+1**

* * *